ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. పోషకాహార ఆధారిత సబ్సిడీకి అదనంగా డి-అమోనియం ఫాస్పేట్ ఎరువులపై వన్-టైమ్ ప్రత్యేక ప్యాకేజీ పొడిగింపును కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.
3. కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడం ద్వారా దేశంలో పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దుతామని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు.
4. గత ఏడాది డిసెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి, పంపిణీలో గణనీయమైన వృద్ధి నమోదైందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది.

--------------------------

**PM- CABINET**

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను ప్రస్తావిస్తూ.. 2025 మొదటి కేంద్ర మంత్రి మండలి సమావేశం రైతుల శ్రేయస్సు కోసం అంకితం

చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలకు ఆహారం అందించడానికి కష్టపడి పనిచేస్తున్న రైతులను చూసి దేశం గర్విస్తున్నదని మోదీ అన్నారు.

**NSD**

-------------------------

**REV. CABINET - DAP FERTILIZER**

పోషకాహార ఆధారిత సబ్సిడికి అదనంగా డి-అమోనియం ఫాస్ఫేట్ ఎరువులపై వన్-టైమ్ ప్రత్యేక ప్యాకేజీ పొడిగింపును కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. దీని ప్రకారం మెట్రిక్ టన్నుకు 3 వేల 500 రూపాయల చొప్పున రైతులకు గిట్టుబాటు ధరలకు డీఏపీ అందుబాటులో ఉంటుంది. నిన్నటి నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రత్యేక ప్యాకేజీని పొడిగించేందుకు ఎరువుల శాఖ చేసిన ప్రతిపాదనను కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ, రైతులకు 50 కిలోల బస్తాకు 1,350 రూపాయలకే డీఏపీ అందజేస్తామన్నారు. అదనపు భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని మంత్రి చెప్పారు.

**NSD**

----------------------------------

**SHIVRAJ - FARMERS**

కేంద్ర ప్రభుత్వం కొత్త సంవత్సరాన్ని రైతులకు అంకితం చేసిందని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన చౌహాన్ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు

ప్రధాన నిర్ణయాలు తీసుకుందన్నారు. 2025-26 వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కొనసాగింపునకు నిన్న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. DAP ఎరువులపై అదనపు సబ్సిడీని పొడిగించిందని, 2024-25లో భారత వ్యవసాయ అనుబంధ రంగం 3.5 నుండి 4 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నట్లు చౌహాన్ తెలిపారు. బాస్మతీయేతర బియ్యం వ్యాపారం కోసం సహకార మంత్రిత్వ శాఖ ఇండోనేషియా వాణిజ్య మంత్రిత్వ శాఖ నిన్న అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం ఇండోనేషియాకు పది లక్షల మెట్రిక్ టన్నుల బాస్మతీయేతర బియ్యంను భారత్ ఎగుమతి చేస్తుందని శివరాజ్ సింగ్ తెలిపారు.

**NSD**

---------------------------

**POVERTY FREE VILLAGE**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడం ద్వారా దేశంలోని పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దుతామని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన వివిధ పనులను సమీక్షించిన మంత్రి, నెలవారీ ప్రాతిపదికన లక్ష్యాలు నిర్దేశిస్తామని, ఆ లక్ష్యాలను సాధించడానికి కృషి జరుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల పేదరికం లేని భారతదేశాన్ని సాకారం చేయడంలో ఈ చర్య ప్రధాన పాత్ర పోషిస్తుందని మంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద 42 లక్షల ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యానికి గాను 32

లక్షల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి చెప్పారు.  ఈ ఏడాది పెండింగ్‌లో ఉన్న పది లక్షల ఇళ్లను మంజూరు చేయడంపై దృష్టి సారిస్తామని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**NSD**

---------------------------

**GST COLLECTIONS-DECEMBER**

గత ఏడాది  డిసెంబర్‌తో పోలిస్తే మొత్తం స్థూల వస్తువులు సేవల పన్ను GST వసూళ్లు ఈ డిసెంబర్ లో 7.3 శాతం పెరిగి 1.76 లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. డిసెంబర్ 2023లో మొత్తం స్థూల GST ఆదాయం 1.64 లక్షల కోట్ల రూపాయలు. 2024 డిసెంబర్‌లో సెంట్రల్ జీఎస్టీ వసూళ్లు 32 వేల 836 కోట్ల రూపాయలు కాగా, రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు 40 వేల 499 కోట్ల రూపాయలుగా ఉంది. ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్‌టి 47 వేల 783 కోట్ల రూపాయలు వసూలు కాగా,  సెస్ 11 వేల 471 కోట్ల రూపాయలుగా ఉంది.

**NSD**

------------------------------

**COAL PRODUCTION**

గతేడాది డిసెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి,  పంపిణీలో గణనీయమైన వృద్ధి నమోదైందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. డిసెంబర్‌లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 97.94 మిలియన్ టన్నులకు చేరుకుంది, గత ఏడాది ఇదే నెలలో నమోదైన 92.98 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 5.33 శాతం. అధిగమించింది.   డిసెంబర్ వరకు మొత్తం బొగ్గు ఉత్పత్తి కూడా గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 2023-24 మధ్యకాలంలోని ఉత్పత్తి 684.45 మిలియన్ టన్నులతో పోలిస్తే, 2024-25లో

726.29 మిలియన్ టన్నులకు చేరుకుంది. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి మంత్రిత్వ శాఖ  పనితీరును  ఈ పెరుగుదలలు ప్రతిబింబిస్తున్నాయి.

**NSD**

--------------------------

**AMIT SHAH-BOOK RELEASE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇదే కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ప్రముఖ రచయితలు, విద్యావేత్తలు, మంత్రిత్వ శాఖ అధికారులు   ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 'జమ్మూ కాశ్మీర్ అండ్ లడఖ్ త్రూ ది ఏజెస్' పేరుతో రూపొందించిన ఈ పుస్తకం జమ్మూ కాశ్మీర్   లడఖ్ కథను తెలిపే ప్రయత్నం చేస్తుంది.

**NSD**

--------------------------

**REPUBLIC DAY - TICKET**

ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ కవాతు  బీటింగ్ రిట్రీట్ కోసం టిక్కెట్ల విక్రయం ఈరోజు ప్రారంభమవుతుంది. సేన భవన్, శాస్త్రి భవన్, జంతర్ మంతర్, ప్రగతి మైదాన్, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్లలో ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును కౌంటర్లలో చూపించి టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. సామాన్య ప్రజలు కూడా aamantran.mod.gov.in వెబ్‌సైట్, ఆమంత్రన్ మొబైల్ యాప్ నుండి నేరుగా టిక్కెట్‌లను కొనుగోలు చేయవచ్చు.

జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు టిక్కెట్ ధరలు 20 నుండి 100 రూపాయల వరకు ఉండగా, బీటింగ్ రిట్రీట్ రిహార్సల్‌కు 20 రూపాయలకు టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి.

**NSD**

----------------------

**BHOPAL GAS TRAGEDY**

భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగిన 40 సంవత్సరాల గడిచిన తర్వాత, గత రాత్రి మూసివేసిన యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి 377 టన్నుల ప్రమాదకర వ్యర్థాలను తరలించే కార్యక్రమం ప్రారంభమైంది. భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని ధార్ జిల్లాలోని పితంపూర్ పారిశ్రామిక ప్రాంతానికి 12 సీల్డ్ కంటైనర్ ట్రక్కుల్లో విషపూరిత వ్యర్థాలను తరలిస్తున్నారు. వ్యర్థాలను తీసుకెళ్తున్న 12 కంటైనర్ ట్రక్కులు రాత్రి 9 గంటల ప్రాంతంలో ప్రయాణంలో ఎక్కడ ఆగకుండా బయలుదేరాయి. భోపాల్ గ్యాస్ ట్రాజెడీ రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రమాదకర వ్యర్థాలను రవాణా చేసే వాహనాల కోసం గ్రీన్ కారిడార్‌ను రూపొందించామన్నారు.

**NSD**

-----------------------

**MAHA-NAXAL**

మహారాష్ట్రలో, నక్సల్స్ ప్రభావిత జిల్లాలో నిన్న ఒక రోజు పర్యటనలో ఉన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో, 11 మంది నక్సలైట్లు, తీవ్రవాద నాయకురాలు తారక్క గడ్చిరోలి పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన 11 మంది నక్సలైట్లలో 8 మంది మహిళలు, ముగ్గురు

పురుషులు ఉన్నారు. కాగా మహారాష్ట్రలో ఈ 11 మంది మీద కోటి రూపాయల కంటే ఎక్కువ నగదు పురస్కారం ఉంది. దండకారణ్య జోనల్ కమిటీ అధినేతగా 34 ఏళ్లుగా చురుకైన నక్సలైట్‌గా ఉన్న తారక్క నిన్న లొంగిపోయి  జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ లొంగిపోయిన నక్సలైట్లందరికీ సాధారణ జీవితం గడపడానికి మహారాష్ట్ర ప్రభుత్వం 86 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించింది.

**NSD**

-----------------------

**NEW ORLEANS-ATTACK**

అమెరికాలో, నూతన సంవత్సరం రోజున న్యూ ఓర్లీన్స్ ఫ్రెంచ్ క్వార్టర్‌లో పికప్ ట్రక్కులో ఉన్న ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా గుంపుపైకి దూసుకెళ్లాడు, ఈ దుర్ఘటనలో  15 మంది మరణించారు.  35 మంది గాయపడ్డారు. ఈ ఘటనను ఉగ్రవాదుల దాడిగా భావించి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. షంసుద్దీన్ బహార్ జబ్బార్ అనే 42 ఏళ్ల అనుమానితుడు ఆయుధాలు ధరించి వాహనం నుండి బయటకు వచ్చిన తర్వాత రైఫిల్‌తో పోలీసులతో జరిగిన కాల్పుల్లో మరణించాడు. కాగా ఈ ఘటనలో ఇద్దరు అధికారులు గాయపడగా,  వారి పరిస్థితి నిలకడగా ఉంది.

**NSD**

-----------------------

**PM - DR K S MANILAL**

పద్మ అవార్డు గ్రహీత, ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞుడు డాక్టర్ కెఎస్ మణిలాల్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. వృక్షశాస్త్రంలో ఆయన చేసిన గొప్ప కృషి రాబోయే తరాల వృక్షశాస్త్రజ్ఞులు  పరిశోధకులకు దిగ్జ్యోతిగా కొనసాగుతుందని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేరళ చరిత్ర, సంస్కృతిపై మణిలాల్ కు వృక్షశాస్త్రంతో పాటు అంతే మక్కువ ఉందని నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

------------------------

**REV. PM - DILJIT DOSANJH**

ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దోసాంజ్ నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. దిల్జిత్ దోసాంజ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ప్రతిభను సంప్రదాయాన్ని మిళితం చేశారని సామజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. సంగీతం, సంస్కృతి, మరెన్నో అంశాలను తమ సంభాషణలో చోటుచేసుకున్నాయని మోదీ చెప్పారు. 2025 సంవత్సరానికకి ఇది అద్భుతమైన ప్రారంభం అని, ప్రధానమంత్రితో ఇది మరపురాని సమావేశం అని దిల్జిత్ చెప్పారు.

**NSD**

---------------------

**MAHARASHTRA ACCIDENT**

మహారాష్ట్రలో నిన్న జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మొదటి సంఘటనలో, షోలాపూర్ జిల్లాలోని అక్కల్‌కోట్‌కు యాత్రికులను తీసుకెళ్తున్న జీపు ట్రక్కును ఢీకొనడంతో నలుగురు మృతి చెందగా, పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. రెండవ

సంఘటన జల్నా జిల్లాలోని ధులే-సోలాపూర్ హైవేపై  ఒక కుటుంబం అక్కల్‌కోట్ నుండి తిరిగి వస్తుండగా రోడ్డు పక్కన విరిగిన ట్రక్కును ఢీకొట్టగా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మరణించారు  మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

**NSD**

---------------------

**SHUKLA MP-I**
**02.01.2025**

**AMIT SHAH-BOOK RELEASE**

Union Home Minister Amit Shah will preside over a book release function in New Delhi today as the Chief Guest. Union Education Minister, Dharmendra Pradhan will be the Guest of Honour. Eminent authors, academicians, officials of the Ministry and other dignitaries will also be present at the event. The book, titled 'Jammu Kashmir and Ladakh: Through the Ages' seeks to present the story of Jammu Kashmir and Ladakh. It is presented in seven sections that cover over three thousand years of the region's history. Published in Hindi and English, this book is the result of collaborative efforts of the National Book Trust, India, and the Indian Council of Historical Research.

**CB/PIB/0347**

**SHUKLA MP-I**
**02.01.2025**

**PM - DR K S MANILAL**

Prime Minister Narendra Modi has expressed sadness at the demise of Padma Awardee and eminent botanist, Dr. KS Manilal. In his message, Mr Modi said his rich work in botany will continue to be a guiding light for generations of upcoming botanists and researchers. Mr Modi said he was equally passionate about the history and culture of Kerala.

**CB/Suparna/0406**

**SHUKLA MP-I**
**02.01.2025**

**BHOPAL GAS TRAGEDY**

Forty years after the Bhopal gas tragedy, the shifting of some 377 tons of hazardous waste began from the defunct Union Carbide factory last night for its disposal. The toxic waste is being shifted in 12 sealed container trucks to the Pithampur industrial area in Dhar district, 250 km away from Bhopal. 12 container trucks carrying the waste set off on a non-stop journey around 9 pm. Bhopal Gas Tragedy Relief and Rehabilitation Department Director Swatantra Kumar Singh that a green corridor was created for the vehicles transporting the hazardous waste. He said, around 100 people worked in 30-minute shifts since Sunday to pack and load the waste in trucks. Initially, some of the waste will be burnt at the waste disposal unit in Pithampur and the residue (ash) will be examined to find whether any harmful elements are left, Singh said. The smoke from the incinerator will pass through special four-layer filters so that the surrounding air is not polluted, he said.

Highly toxic methyl isocyanate (MIC) gas leaked from the Union Carbide pesticide factory on the intervening night of December 2-3, 1984, killing at least 5,479 people and leaving thousands with serious and long-lasting health issues. It is considered to be among the worst industrial disasters in the world.

Madhya Pradesh High Court on December 3 rebuked authorities for not clearing the Union Carbide site in Bhopal despite directions from Supreme Court and set a four-week deadline to shift the waste.

**VARIOUS SOURCES/0547**

**GAURAV:HC EP-I**
**01.01.2025**
**MAHA-NAXAL**

In Maharashtra, as many as 11 Naxalites, including a fierce Naxalite leader Tarraka, surrendered before the Gadchiroli police today in the presence of Chief Minister Devendra Fadnavis, who was on a day-long tour of the Naxal-affected district. Out of the 11 fierce Naxalites who surrendered, 8 were women and 3 were men. Tarraka, who is the head of

the Dandakaranya Zonal Committee and an active Naxalite for the last 34 years, also surrendered today and returned to the mainstream. All of these surrendered Naxalites have been given financial assistance worth 86 lakh rupees by the state government to lead a normal life.
Meanwhile, during his Gadchiroli tour on the first day of the new year, the Chief Minister also inaugurated a bus service in the remote village from Aheri to Gardewada (गर्देवाडा) and a check post at Pengunda (पेनगुंडा) connecting the Chhattisgarh border. The Chief Minister also inaugurated the first phase of Lloyds steel industry at Konsari (कोनसरी) with an investment of 6,200 crore rupees and employment generation of over four thousand jobs.

<><>

**DHANANAJAY WANKHEDE/NAGPUR/MAIL/ 1936 HRS**

**SHUKLA** **MP-I**
**02.01.2025**

**REV. PM - DILJIT DOSANJH**

Singer and actor Diljit Dosanjh met Prime Minister Narendra Modi in New Delhi yesterday. In a social media post, Mr Modi said Diljit Dosanjh is truly multifaceted, blending talent and tradition. Mr Modi said they connected over music, culture and more. The singer said, it was a fantastic start to 2025 and a very memorable meeting with the Prime Minister. He added that they talked about a lot of things including music. The singer said, he realised why India is called great **while** touring the country. Mr Modi said India's greatest strength is her vibrant society. They also spoke about yoga and called it beneficial.

**CB/DIWAKER/SUPARNA/MAIL/0410**

**SHUKLA** **MP-II**
**02.01.2025**
**NEW ORLEANS-ATTACK**

In the United States, a man in a pickup truck deliberately drove into a crowd in New Orleans' French Quarter early on New Year’s Day, killing at least 15 people and injuring 35 others. Authorities are investigating the

incident as a terrorist attack. The suspect, identified as 42-year-old Shamsuddin Bahar Jabbar, was killed in a shootout with police after exiting the vehicle armed with an assault rifle. Two officers were injured in the exchange but are in stable condition.

According to sources, Jabbar served in the US Army until January 2015 and in the Army Reserve until July 2020, ending his service with the rank of staff sergeant. The attack occurred at the intersection of Canal and Bourbon streets, where Jabbar bypassed barricades, fired into the crowd, and drove into pedestrians. Investigators are searching for explosive devices and additional suspects. A black flag displayed on the truck is being examined for links to ISIS or other foreign terror organizations.

President Joe Biden condemned the attack, extended condolences to the victims' families, and pledged federal support for the investigation and recovery efforts, emphasising that there is no justification for violence of any kind.

**MANIK/CB/NET/0502**

**SHUKLA MP-I**
**02.01.2025**
**REPUBLIC DAY - TICKET**

The sale of tickets for Republic Day Parade 2025 and Beating Retreat will commence today. The Defence Ministry said, the tickets can be purchased from the counters opened at Sena Bhawan, Shastri Bhawan, Jantar Mantar, Pragati Maidan and Rajiv Chowk Metro Station on production of Original Photo ID Card. The General public can also buy tickets directly from the website aamantran.mod.gov.in and Aamantran mobile app. The ticket prices are between 20 and 100 rupees for the Republic Day parade on 26th January, while for the Beating Retreat rehearsal, tickets will be available for 20 rupees.

**CB/DIPENDRA/0414**

**SHUKLA MP-I**
**02.01.2025**

**PM - DR K S MANILAL**

Prime Minister Narendra Modi has expressed sadness at the demise of Padma Awardee and eminent botanist, Dr. KS Manilal. In his message, Mr Modi said his rich work in botany will continue to be a guiding light for

generations of upcoming botanists and researchers. Mr Modi said he was equally passionate about the history and culture of Kerala.

**CB/Suparna/0406**

**GAURAV EP-I**
**01-01-2025**
**REV. CABINET - DAP FERTILIZER**

Union Cabinet has approved the extension of One-time Special Package on Di-Ammonium Phosphate (DAP) fertilizers beyond the Nutrient Based Subsidy at three thousand 500 rupees per Metric tonnes. It has approved the proposal of the Department of Fertilizers for the extension of the Special Package from today till further orders to ensure sustainable availability of DAP at affordable prices to the farmers. Briefing media after the Cabinet meeting in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said the farmers will continue to get DAP at one thousand 350 rupees per bag of 50 Kilogram. **The tentative budgetary requirement for it will be approximately upto three thousand 850 crore rupees.** He said, the extra burden will be borne by the Union Government.

(**Byte - Ashwini Vaishnaw)**

The move will ensure availablity of DAP to farmers at subsidized, affordable and resonable prices.

**<><>ANUPAM/DIPENDRA/1744 HRS**

**GAURAV EP-I**
**01-01-2025**
**COAL PRODUCTION**

The Ministry of Coal has recorded significant growth in coal production and dispatch in December 2024. The total coal production during December reached 97.94 million tonnes, surpassing the production of 92.98 million tonnes recorded during the same month in the previous year, with a growth rate of 5.33 percent. Captive and other mines produced 18.95 million tonnes, reflecting a significant growth of 29.61 percent compared to 14.62 million tonnes in the corresponding period of the previous year. The cumulative coal production up to December also witnessed substantial growth, reaching 726.29 million tonnes in 2024-25, compared to 684.45 million tonnes during the corresponding period of 2023-24. This showcases the Ministry’s relentless efforts to meet the rising

energy demand.
**<><>Suparna/2039 hrs**

**GAURAV EP-I 01-01-2025**
**POVERTY FREE VILLAGE**

Rural Development Minister Shivraj Singh Chauhan has said that villages in the country will be made poverty-free by properly implementing all the schemes. Reviewing various works of his ministry in New Delhi today, Mr. Chauhan said that the targets will be set on a monthly basis, and efforts will continue to achieve those targets. He said that this effort will play a major role in realizing the dream of Prime Minister Narendra Modi of a poverty-free India. The Minister said that, against the target of constructing 42 lakh houses under the Pradhan Mantri Awas Yojana Gramin, around 32 lakh houses have been sanctioned, and over four lakh houses have been completed from June to December last year. Mr. Chauhan said that this year, emphasis will be laid on sanctioning the pending ten lakh houses against the target allocated earlier for 2024-25.

**<><>DIPENDRA/2037 HRS**

**GAURAV EP-I 01-01-2025**
**SHIVRAJ - FARMERS**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that the Narendra Modi government has dedicated the new year to the farmers. Briefing reporters in New Delhi, Mr. Chouhan said the government has taken three major decisions for the welfare of farmers. He said the Union Cabinet today approved the continuation of PM Fasal Bima Yojana and the Restructured Weather-Based Crop Insurance Scheme till 2025-26 and extended additional subsidy on DAP fertilizers. Mr. Chouhan said that India's agriculture and allied sector is expected to grow at 3.5 to 4 percent in 2024-25. He said the Cooperation Ministry and Indonesia's Trade Ministry today signed an MoU for the trade of non-basmati rice. The Minister said India will export ten lakh metric tonnes of non-basmati white rice to Indonesia. (**Byte - Shivraj Singh Chouhan)**

**<><>DIPENDRA/1953 HRS**

**GAURAV:HC EP-I**
**01.01.2025**
**MAHARASHTRA ACCIDENT**

Eight people were killed and several others injured in two separate road accidents in Maharashtra today. In the first incident, a jeep carrying pilgrims to Akkalkot in Solapur district collided head-on with a truck, resulting in four fatalities and several serious injuries. The second incident occurred on the Dhule-Solapur highway in Jalna district, when a family was returning from Akkalkot and collided with a broken-down truck at the roadside, killing four people from the same family and critically injuring two others. <><>

**ANKITA APTE, MUMBAI,**

**MAIL, 1927 HRS**